


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 22-09-2026 | సంపుటి - 31 | సంచిక - 120 | రూ : 4 | పేజీలు: 8

తెలంగాణ మలిదశఉద్యమంలో
కీలక పాత్ర

లింగాల కేదారి, పుష్పలత సేవలు మరువలేనివి

- వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన లింగాల కేదారి, ఆయన భార్య పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత అంకితభావంతో అందించిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. కేదారి దంపతులు ఒక సాధారణ హోటల్ నడుపుతూ, అన్నం పరబ్రహ్మస్వరూపమని, వృథా చేయకూడదని అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా నడుచుకున్నారు. ఉద్యమ సమయంలో వీరు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న విషాదకర

తరువాయి 2లో

పార్టీ శ్రేణుల అణచి వేతకు
రాష్ట్రే సీర్కారు కుట్ర

- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం
- మేం తప్పులు చేస్తే చర్యలు తీసుకోవచ్చు
- సిరిసిల్లలో 8 వేల ఎకరాలు కబ్జా చేసిందెవరు? : బీఆర్ఎస్ నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన
- జూరాలలో నీళ్లున్నా ఎందుకు విడుదల చేయటం లేదు?
- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం : బీఆర్ఎస్
- నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన



హైదరాబాద్ : జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడయాతో మాట్లాడుతూ వరద జలాలపై కట్టిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే ఇక్కడ నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద కూడా నీరు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ ఏడాది వచ్చిన 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ కేవలం 28 టీఎంసీలు మాత్రమే వాడిందని వివరించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే

తరువాయి 2లో


సిమ్ కార్డు ఫ్రాడ్
మూడేళ్ల జైలు, రూ.50 లక్షల పెనాల్టీ!

- అనుమతి లేకుండా గుర్తింపు పత్రాలను ఉపయోగించి సిమ్ తీసుకుంటే కఠిన శిక్ష
- ఐఎంఈఐలో మార్పులు చేయడం కూడా తీవ్ర నేరమేన్న డీఓటీ
- ఛత్తీస్‌గఢ్‌లో 25 సిమ్‌ల అక్రమ యాక్టివేషన్
- పీఓఎస్ ఏజెంట్‌ను శాశ్వతంగా బ్లాక్ చేసిన అధికారులు



సిమ్ కార్డుల దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. ఇతరుల గుర్తింపు పత్రాలను వారి అనుమతి లేకుండా ఉపయోగించి సిమ్ తీసుకోవడం,

తరువాయి 2లో



శబరిమల బోర్డుపై కేరళ మంత్రి సీరియస్..
హైకోర్టుకు వెళతానని హెచ్చరిక

- శబరిమలలో ప్రసాదం కొరతపై తీవ్ర వివాదం
- దేవస్వం బోర్డుపై కేరళ మంత్రి మురళీధరన్ ఆగ్రహం
- అవసరమైతే హైకోర్టుకు వెళతానని చ్చరిక
- భక్తుల రద్దీ పెరగడంతోనే కొరత ఏర్పడిందన్న బోర్డు
- విచారణ కమిటీ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తానన్న మంత్రి

ప్రఖ్యాత శబరిమల అయ్యప్ప ఆలయంలో ప్రసాదాల కొరత తీవ్ర వివాదానికి దారితీసింది. భక్తులకు అరవణ పాయసం, అప్పం తగినంతగా అందకపోవడంపై కేరళ దేవాదాయ శాఖ మంత్రి కె. మురళీధరన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం

తరువాయి 2లో

స్పేస్‌లో చైనా జోరు
4 రాకెట్లు.. 30 శాటిలైట్లు!

- మూడు వేర్వేరు ప్రయోగ కేంద్రాల నుంచి ప్రయోగాలు
- ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చిన నాలుగు రాకెట్లు
- రెండు రాకెట్లను అభివృద్ధి చేసిన ప్రైవేటు సంస్థలు
- నాలుగు ప్రయోగాల్లో జరగని రాకెట్ దశల రికవరీ





యూపీఐ ఛార్జీలు వద్దు..
కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి

- యూపీఐ చెల్లింపులపై ఛార్జీల నుంచి మినహాయింపు కోరిన రిటైలర్లు
- అతి తక్కువ లాభాలతో వ్యాపారం చేస్తున్నామని ఆవేదన
- 0.4 శాతం ఎండీఆర్ విధిస్తే వ్యాపార మనుగడకే ప్రమాదమని హెచ్చరిక
- ఇప్పటికే స్మార్ట్‌ఫోన్ల ధరలు భారీగా పెరిగాయని వెల్లడి
- ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసిన మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్

2లో

మరికొంత కాలం యూపీఐ
ఉచితంగానే కొనసాగించాలి

- నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్
- ఛార్జీలు విధిస్తే వ్యాపారులు నగదు వైపు వెళ్లే ప్రమాదం
- యూపీఐ నిర్వహణ ఖర్చు కంటే డిజిటల్ ఎకానమీ ప్రయోజనాలే ఎక్కువ
- నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్ సూచన



డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం..
జపోరిఝియాపై భీకర దాడులు

- రష్యాపై 1,000కి పైగా డ్రోన్లతో దాడి చేసిన ఉక్రెయిన్
- జపోరిఝియా నగరంపై ప్రతీకార దాడులు ప్రారంభించిన రష్యా
- నివాస భవనాలపై దాడులు జరుగుతున్నాయన్న జెలెన్‌స్కీ
- ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిందన్న డొనాల్డ్ ట్రంప్
- న్యూయార్క్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యే అవకాశం



రష్యాఉక్రెయిన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్ఠకు చేరాయి. ఆదివారం నాడు రష్యా భూభాగంపై ఉక్రెయిన్ వెయ్యికి పైగా డ్రోన్లతో భారీ దాడికి పాల్పడటంతో, మాస్కో ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన జపోరిఝియాను లక్ష్యంగా చేసుకుని రష్యా బలగాలు విరుచుకుపడుతున్నాయి.

తరువాయి 2లో

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర

హైదరాబాద్ : తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన లింగాల కేదారి, ఆయన భార్య పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత అంకితభావంతో అందించిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. కేదారి దంపతులు ఒక సాధారణ హోటల్ నడుపుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, వృథా చేయకూడదని అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా నడుచుకున్నారు. ఉద్యమ సమయంలో వీరు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న విషాదకర సంఘటనలో మరణించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నుంచి సీఎం ఓఎస్డీ రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన ఆర్థిక సాయాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

*** మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షల సాయం**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన మండల సమ్మిరెడ్డి కుమారుడు మండల రాజు (34) 2013 జూన్ 20న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు.ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజ్ఞప్తి మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ ఉద్యమంలో మండల రాజు చురుకుగా పాల్గొన్నారని, ఈ క్రమంలో ఆయన అరెస్టై చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించబడ్డారని, ఆ తర్వాత కాలంలో అదృశ్యమయ్యారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. మండల రాజు తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని, ప్రస్తుతం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రోజువారీ జీవనోపాధికి ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కోటా కింద మానవతా దృక్పథంతో ఆయన తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మి రెడ్డికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

సిమ్ కార్డు ఫ్రాడ్
మూడేళ్ల జైలు, రూ.50 లక్షల పెనాల్టీ!

సిమ్ కార్డుల దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. ఇతరుల గుర్తింపు పత్రాలను వారి అనుమతి లేకుండా ఉపయోగించి సిమ్ తీసుకోవడం, టెలికాం గుర్తింపులను దుర్వినియోగం చేయడం, ఐఎంఈఐ నంబర్లలో అక్రమంగా మార్పులు చేయడం తీవ్ర నేరాలుగా పరిగణిస్తామని టెలికమ్యూనికేషన్స్ శాఖ (డీఓటీ) తెలిపింది. ఇలాంటి నేరాలకు మూడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఛత్తీస్‌గఢ్‌లో వెలుగుచూసిన ఓ మోసం నేపథ్యంలో ఈ హెచ్చరిక జారీ చేసింది. అక్కడ ఓ పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) ఏజెంట్.. ప్రజలకు తెలియకుండా వారి గుర్తింపు పత్రాలతో 25 సిమ్ కార్డులను యాక్టివేట్ చేసినట్లు గుర్తించారు. విషయం బయటపడిన వెంటనే టెలికమ్యూనికేషన్స్ శాఖ, మొబైల్ సేవల సంస్థలతో కలిసి చర్యలు చేపట్టింది. సంబంధిత పీఓఎస్ ఏజెంట్‌ను బ్లాక్ చేసింది. ఇకపై అతడి దుకాణం నుంచి కొత్త మొబైల్ కనెక్షన్లు జారీ చేయకుండా శాశ్వతంగా నిషేధించింది. ఆ 25 మొబైల్ నంబర్లను డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ (డీఐపీ) ద్వారా పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న కనెక్షన్లకు మళ్లీ ధ్రువీకరణ చేపట్టారు. సరైన ధ్రువీకరణ ఇవ్వని సిమ్‌లను డీయాక్టివేట్ చేశారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల్లో టెలికాం వనరుల దుర్వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో డీఓటీ ఈ హెచ్చరిక చేసింది. ప్రజల గుర్తింపు పత్రాలను వారి అనుమతి లేకుండా ఉపయోగించి సిమ్ తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది.

పార్టీ శ్రేణుల అణచి వేతకు రాష్ట్ర సర్కారు కుట్ర

హైదరాబాద్ : జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వరద జలాలపై కట్టిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే ఇక్కడ నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద కూడా నీరు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ ఏడాది వచ్చిన 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ కేవలం 28 టీఎంసీలు మాత్రమే వాడిందని వివరించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రైతులకు మొదటి శత్రువులా తయారయ్యారని అన్నారు. ఎల్‌నినో తరహాలో ఎల్ కాంగో వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. రైతుల కోసం వెళ్లిన బీఆర్ఎస్ నేతలను దుర్మార్గంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో భయటపెట్టలేరని అన్నారు. జూరాల కింద ఒక్క ఎకరం పంట ఎండినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడతామనీ, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాలు కాకుండా రైతుల ప్రయోజనాలు ముఖ్యం కావాలని సూచించారు. రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని కోరారు. కన్నేపల్లి, నార్లాపూర్ పంపులను వెంటనే ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి పది టీఎంసీల నీరు తీసుకొచ్చి పంటలను కాపాడాలని చెప్పారు. తాము ఏమైనా తప్పులు చేసి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు అయినా తీసుకోవచ్చని అన్నారు. డ్రామాలు తగవనీ, భూముల వద్దకు వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు. ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని సవాల్ చేస్తే ఇప్పటి వరకు కనీసం స్పందన లేదని అన్నారు. సిరిసిల్ల వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చెప్తారని ప్రశ్నించారు. నేతన్నల ఆత్మహత్యలు, రైతుబంధు ఎగ్గొట్టింది వివరిస్తారా?అని ఎద్దేవా చేశారు.

స్పేస్‌లో చైనా జోరు
4 రాకెట్లు.. 30 శాటిలైట్లు!

చైనా అంతరిక్ష రంగంలో దూకుడు పెంచుతోంది. కేవలం 45 గంటల వ్యవధిలో నాలుగు రాకెట్లను విజయవంతంగా ప్రయోగించింది. మూడు వేర్వేరు ప్రయోగ కేంద్రాల నుంచి ఈ ప్రయోగాలు జరిగాయి. సెప్టెంబర్ 15, 16 తేదీల్లో చేపట్టిన ఈ ప్రయోగాల్లో ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీల రాకెట్లు కూడా ఉన్నాయి. మొదటి ప్రయోగం సెప్టెంబర్ 15న జియుక్వాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుంచి జరిగింది. ల్యాండ్‌స్పేస్ సంస్థకు చెందిన జుక్యూ2ఈ రాకెట్ 10 ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. క్వియాన్‌ఫాన్ బ్రాడ్‌బ్యాండ్ మెగా శాటిలైట్ నెట్‌వర్క్ కోసం వీటిని పంపారు. ఈ నెట్‌వర్క్‌లో భవిష్యత్తులో దాదాపు 15 వేల ఉపగ్రహాలను ప్రవేశపెట్టాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది. అదే రోజు షాంఘై సముద్ర తీరంలోని మొబైల్ ప్లాట్‌ఫామ్ నుంచి ఒరియెన్‌స్పేస్ గ్రావిటీ1 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇది మరో తొమ్మిది క్వియాన్‌ఫాన్ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. ఘన ఇంధనంతో పనిచేసే ఈ రాకెట్ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సాలిడ్ ఫ్యూయల్ రాకెట్‌గా గుర్తింపు పొందింది. మూడో ప్రయోగం హైనాన్ దీవిలోని వెన్‌చాంగ్ కేంద్రం నుంచి జరిగింది. ప్రభుత్వ రంగానికి చెందిన లాంగ్ మార్చ్12 రాకెట్ తొమ్మిది ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపింది. ఇవి సాట్‌నెట్ పేరుతో ఏర్పాటు చేస్తున్న మరో భారీ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ కోసం ఉద్దేశించినవి. ఇందులో దాదాపు 13 వేల ఉపగ్రహాలను ప్రవేశపెట్టే ప్రణాళిక ఉంది. నాలుగో ప్రయోగంతో ఈ వరుస ముగిసింది. జియుక్వాన్ నుంచి కుయ్‌జౌ 11 రాకెట్ రెండు రాడార్ భూ పరిశీలన ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. మొత్తంగా నాలుగు ప్రయోగాల్లో 30 ఉపగ్రహాలను చైనా కక్ష్యలోకి పంపింది. ఈ నాలుగు ప్రయోగాలు చైనా అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల పాత్ర పెరుగుతున్న విషయాన్ని కూడా చూపించాయి. అయితే ఈ నాలుగు ప్రయోగాల్లో ఏ రాకెట్ బూస్టర్‌ను తిరిగి భూమికి తీసుకురాలేదు. కాగా, జుక్యూ3, లాంగ్ మార్చ్10బీ రాకెట్ల తొలి దశలను విజయవంతంగా ల్యాండ్ చేసి పునర్వినియోగ సాంకేతికతలో చైనా ముందడుగు వేసింది.

డ్రోన్ల దాడికి రష్యా ప్రతీకారం..
జపోరిఝియాపై భీకర దాడులు

రష్యాఉక్రెయిన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్ఠకు చేరాయి. ఆదివారం నాడు రష్యా భూభాగంపై ఉక్రెయిన్ వెయ్యికి పైగా డ్రోన్లతో భారీ దాడికి పాల్పడటంతో, మాస్కో ప్రతీకార చర్యలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన జపోరిఝియాను లక్ష్యంగా చేసుకుని రష్యా బలగాలు విరుచుకుపడుతున్నాయి. జపోరిఝియాలోని షాపింగ్ మాల్స్, నివాస సముదాయాలపై రష్యా దాడులు చేస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ దాడుల్లో పలువురు పౌరులు గాయపడినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, తాజా పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, రష్యాలోని చమురు శుద్ధికర్మాగారాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, ఇది మాస్కో నియంత్రణ కోల్పోయేలా చేసిందని వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు పరస్పర దాడులకు తెగబడుతుండటంతో ప్రస్తుతం కాల్పుల విరమణకు ఉన్న అవకాశాలు క్షీణించాయి. మరోవైపు, ఈ వారం న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ క్రమంలో రష్యాతో ఉద్రిక్తతలను తగ్గించే మార్గాలపై చర్చించేందుకు జెలెన్‌స్కీ, ట్రంప్‌తో భేటీ అయ్యే అవకాశం ఉందని సమాచారం.

మరికొంత కాలం యూపీఐ ఉచితంగానే కొనసాగించాలి

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలను మరికొంత కాలం పాటు ఉచితంగానే కొనసాగించాలని నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్ ప్రభుత్వానికి సూచించారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించాలన్న ఇటీవలి నిర్ణయంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ పలు కీలక అంశాలను వెల్లడించారు. యూపీఐ వ్యవస్థ నిర్వహణకు ఏటా సుమారు రూ.20,000 కోట్ల మేర వ్యయమవుతున్న మాట వాస్తవమే అయినప్పటికీ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ద్వారా దేశానికి లభించే ప్రయోజనాలు ఆ ఖర్చు కంటే చాలా ఎక్కువని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక వ్యవస్థలో నగదు వినియోగం గణనీయంగా తగ్గే వరకు యూపీఐ సేవలను ఉచితంగానే ఉంచడం శ్రేయస్కరమని ఆయన స్పష్టం చేశారు. చిన్న వ్యాపారులు, వర్తకులపై 0.4 శాతం మేర ఛార్జీలు విధిస్తే, వారిలో చాలామంది తిరిగి నగదు లావాదేవీల వైపు మళ్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఇది డిజిటల్ చెల్లింపుల లక్ష్యానికి విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. యూపీఐ సేవలను ఉచితంగా కొనసాగించడం, అధిక విలువ కలిగిన లావాదేవీలపై ఛార్జీలు విధించడంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో రాజీవ్ కుమార్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

యూపీఐ ఛార్జీలు వద్దు.. కేంద్రానికి మొబైల్ రిటైలర్ల విజ్ఞప్తి

యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదిత మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) లేదా ఇతర అదనపు ఛార్జీల నుంచి తమకు మినహాయింపు ఇవ్వాలని ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ (ఏఐఎంఆర్ఏ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఇప్పటికే అత్యల్ప లాభాలతో వ్యాపారాలు నిర్వహిస్తున్నామని, ఈ అదనపు భారం తమ మనుగడను దెబ్బతీస్తుందని అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏఐఎంఆర్ఏ లేఖ రాసింది. దేశవ్యాప్తంగా 1.50 లక్షల మందికి పైగా చిన్న, మధ్య తరహా మొబైల్, ఎలక్ట్రానిక్స్ రిటైలర్లకు తాము ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అసోసియేషన్ తెలిపింది. తాము కేవలం 0.75% నుంచి 1.5% నికర లాభాలతో వ్యాపారాలు సాగిస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై 0.4% ఎండీఆర్ విధిస్తే అది నేరుగా తమ లాభాలను హరిస్తుందని పేర్కొంది. ఉదాహరణకు, నెలకు రూ. 10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు యూపీఐ లావాదేవీలు జరిపే రిటైలర్‌పై ప్రతి నెలా రూ.4,000 నుంచి రూ. 16,000 వరకు అదనపు ఆర్థిక భారం పడుతుందని వివరించింది.విక్రయాలు పడిపోవడం, నిర్వహణ ఖర్చులు పెరగడంతో మొబైల్ రిటైల్ రంగం ఇప్పటికే తీవ్ర ఒత్తిడిలో ఉందని అసోసియేషన్ తెలిపింది. దీనికి తోడు స్మార్ట్‌ఫోన్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, 2025లో రూ. 10,000కు లభించిన ఎంట్రీలెవల్ స్మార్ట్‌ఫోన్ ధర ప్రస్తుతం రూ. 17,000కు చేరిందని, 2026 డిసెంబర్ నాటికి ఇది రూ. 20,000కు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది.

శబరిమల బోర్డుపై కేరళ మంత్రి సీరియస్..
హైకోర్టుకు వెళతానని హెచ్చరిక

ప్రఖ్యాత శబరిమల అయ్యప్ప ఆలయంలో ప్రసాదాల కొరత తీవ్ర వివాదానికి దారితీసింది. భక్తులకు అరవణ పాయసం, అప్పం తగినంతగా అందకపోవడంపై కేరళ దేవాదాయ శాఖ మంత్రి కె. మురళీధరన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు వైఫల్యం వల్లే ఈ సంక్షోభం తలెత్తిందని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయిస్తానని ఆయన హెచ్చరించారు. ఆదివారం శబరిమలలో ప్రసాదాల కొరత ఏర్పడటంతో పంపిణీపై అధికారులు ఆంక్షలు విధించారు. ఒక్కో భక్తుడికి కేవలం ఒక అరవణ పాయసం టిన్, మూడు అప్పం ప్యాకెట్లు మాత్రమే అందజేశారు. మధ్యాహ్నం 1:30 గంటలకు కౌంటర్లు మూసివేసి, తిరిగి సాయంత్రం 5 గంటలకు ప్రారంభించడంతో భక్తులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. ఈ పరిణామాలపై దేవస్వం బోర్డు అధికారులు వివరణ ఇచ్చారు. కన్ని మాసం పూజల కోసం గత ఏడాది కంటే 50,000 అదనంగా, మొత్తం 2.6 లక్షల ప్రసాదం టిన్నులను సిద్ధం చేసినట్లు తెలిపారు. అయితే, ఈసారి ఊహించని రీతిలో భక్తుల రద్దీ పెరగడంతో కొరత ఏర్పడిందని వెల్లడించారు. సోమవారం నాటికి నిల్వల కేవలం 14,000 టిన్నులకు పరిమితమయ్యాయని పేర్కొన్నారు. ప్రసాదం తయారీ కేంద్రంలో ఆధునికీకరణ పనులు జరుగుతున్నందున ఈ సమస్య తలెత్తిందన్న బోర్డు వాదనను మంత్రి మురళీధరన్ తప్పుపట్టారు. ముందస్తు సమాచారం, సరైన ప్రణాళిక లేకుండా ఇలాంటి కీలక పనులు ఎలా చేపడతారని ఆయన నిలదీశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఒక ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసే విషయంపై ముఖ్యమంత్రి వి.డి. సతీశన్‌తో చర్చిస్తానని మంత్రి స్పష్టం చేశారు.

బంగాళాఖాతంలో రేపటికి వాయుగుండం.. ఏపీలో 4 రోజులు భారీ వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే నాలుగు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ప్రస్తుతం కేంద్రీకృతమై ఉన్న అల్పపీడనం మంగళవారానికి వాయుగుండంగా బలపడనుందని, దీని ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచికొడతాయని స్పష్టం చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం, మంగళవారం (సెప్టెంబర్ 22) నుంచి రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరగనుంది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన కోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు వర్షాలు, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని తెలిపింది. బుధవారం (సెప్టెంబర్ 23) నాటికి వర్షాల ప్రభావం మరింత పెరగనుంది. అల్లూరి, పోలవరం, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో సైతం కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు.. ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని వివరించింది. ఈ నేపథ్యంలో విపత్తుల నిర్వహణ సంస్థ కీలక హెచ్చరికలు జారీ చేసింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. అందువల్ల మత్స్యకారులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వేటకు వెళ్లరాదని స్పష్టంగా సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ప్రజలు ఎప్పటికప్పుడు అధికారిక ప్రకటనలను గమనిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

రేపు భైంసాలో జరగనున్న గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రత



ప్రజాస్ఫూర్తి, భైంసా: రేపు భైంసా పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆధ్వర్యంలో సోమవారం భైంసా పట్టణంలో పోలీస్ సిబ్బందితో రూట్ మార్చ్ నిర్వహించారు.నిమజ్జన శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాలు, కూడళ్లు, సున్నిత ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిమజ్జనాన్ని త్వరగా పూర్తి చేసుకునేలా సహకరించాలని కోరారు. నిమజ్జన శోభాయాత్రలో డీజే సౌండ్‌ను పరిమితులకు లోబడి వినియోగించాలని సూచించారు. అధిక శబ్దం ఆరోగ్యానికి హానికరమని, నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, యువత మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పోలీస్ శాఖ సూచించిన మార్గాలు, నిబంధనలు పాటించాలని, విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్లు, ట్రాఫిక్ తదితర ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.ఈ రూట్ మార్చ్‌లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపిఎస్ భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కాపాడాలి



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి: తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాపూజీ విగ్రహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు, చిట్యాల మండల అధ్యక్షులు, పద్మశాలీ సంఘం నాయకులు భాగవతం భిక్షపతి, సేరు కుమారస్వామి, దాసరి సుదర్శన్, కుసుమ కృష్ణమోహన్, పాసికంటి శ్రీనివాస్, గుండా వీరస్వామి, పుల్లెరాజేశం, ఎల్ల శంకర్, పేరాల వెంకటేశం, బొద్దుల శంకర్, మావిడాల రవీందర్, దుంప నర్సయ్య, బూర ప్రవీణ్, కొలిపాక శ్రీనివాస్, వంగ కుమారస్వామి, కొలిపాక ప్రసాద్, కుసుమ చంద్రశేఖర్, మామిడి శ్రీకాంత్, కొండి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు హాజరయ్యారు.

ఘనంగా పూజలందుకున్న విఘ్నేశ్వరుడు



జేడిమెట్ల,ప్రజాస్ఫూర్తి: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకర్గ పరిధిలోని సూరారం కాలనీ,రాజీవ్ గాంధీ నగర్,బాల్ రెడ్డి నగర్,వెంకటేశ్వర నగర్ లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి సందర్శించి విగ్నేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణనాధుని అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

సుందరగిరిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

* **అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తాం**
* **మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ జంగ శిరీష రెడ్డి**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:మండలంలోని సుందరగిరి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిల చేతుల మీదుగా సోమవారం గ్రామపంచాయతీలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తామని,రానివారు ఎవరు అదైర్యపడవద్దని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని,ఇందులో భాగంగానే ప్రస్తుతం సుందరగిరి గ్రామానికి మొదటి విడత కింద 1100స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చాయని ఆయన తెలిపారు.రాబోయే రోజుల్లో మిగిలిన అర్హులందరికీ కూడా కార్డులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.అనంతరం సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లభించే సేవలను,ప్రభుత్వ లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా గ్రామ పంచాయతీ పక్షాన నిరంతరం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,గ్రామ వార్డు సభ్యులు ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,జిపిఓ మహమ్మద్ రఫీ,సింగిల్ విండో డైరెక్టర్ రామోజు రాజ్ కుమార్,వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్,శ్రీమూర్తి శ్రీనివాస్,గిరబోయిన రవీందర్,ఎనగందుల రాజేశ్వరి,పెసరు ప్రమీల,నాయకులు ఎలగందుల లక్ష్మణ్,ఎలగందుల శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

కమలాకర్‌కు ఉత్తమ సేవ పురస్కారంతో సత్కారం

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన భారత్ రక్తదాన్ సేవ మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాతలు, సమాజ సేవకులకు ఉత్తమ సేవ పురస్కార్-2026 అవార్డుల కార్యక్రమాన్ని పీఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా రక్తదానం, సమాజ సేవా కార్యక్రమాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి రామవరంనకు చెందిన హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కమలాకర్‌ను ఉత్తమ సేవ పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పురస్కారంతో సత్కరించిన భారత్ రక్తదాన్ సేవ మిషన్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్, సభ్యులకు, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనార్స్ క్లబ్ జేబీ బాలుకు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం తన లక్ష్యమని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నేతల భూ అక్రమాలు, ఫామ్‌హౌస్‌ల నిర్మాణాలపై ఎమ్మెల్యే క్షేత్రస్థాయి పర్యటన



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : శాబాద్ మండలం మద్దూర్ గ్రామంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి, ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఫామ్‌హౌస్‌ను రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

*** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని భూముల విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయని, ఇప్పుడు వాటిపై వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన సమయం వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన నాయకులు భూములు, ఫామ్‌హౌస్‌ల వ్యవహారాల్లో ఎందుకు ఇంత ఆసక్తి చూపుతున్నారని ప్రశ్నించారు. జగదీశ్ రెడ్డి ఎన్నికల అఫిడవిట్‌లలో పేర్కొన్న భూముల వివరాలను ప్రస్తావిస్తూ.. 2014లో సుమారు 6 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొంటే, 2023 నాటికి మద్దూర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయో ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. భూములు సంపాదించుకోవాలంటే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవాలని, కానీ రాజకీయ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ లేదా అసైన్డ్ భూముల విషయంలో అక్రమాలకు పాల్పడే హక్కు ఎవరికీ లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నేతల భూ వ్యవహారాలు, ఫామ్‌హౌస్‌ల నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

సిమెంటు బెంచీలు ఏర్పాటు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:గ్రామస్తుల సౌకర్యార్థం గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో సలిగంటి సైదమ్మ జ్ఞాపకార్థం 30 వేల రూపాయల విలువ గా 10 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. సలిగంటి సైదమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త సలిగంటి వీరయ్య, కుమార్తె కొలిపాక అరుణ, మనవళ్లు కొలిపాక జగదీష్, వంశీకృష్ణలు కలిసి గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఈ బెంచీలను ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రజల రాకపోకలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి గడ్డిపల్లి సెంటర్, బ్యాంకు, హైస్కూల్ తదితర ముఖ్య ప్రదేశాల్లో బెంచీలను ఏర్పాటు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామానికి వచ్చే ప్రజలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఇతరులు కొంతసేపు విశ్రాంతి తీసుకునేందుకు ఈ బెంచీలు ఉపయోగపడనున్నాయి. ప్రజలకు ఉపయోగపడే విధంగా సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయడం ద్వారా తమ కుటుంబ సభ్యురాలు సలిగంటి సైదమ్మ జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలుపుకోవడంతో పాటు గ్రామానికి తమ వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు కోరారు.గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సలిగంటి వీరయ్య కుటుంబ సభ్యులు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని పేర్కొంటూ వారిని అభినందించారు.

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో సమర్థవంతంగా పని చేయాలి



మహబూబాబాద్, ప్రజా స్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యా ప్రమాణాల పెంపుదలకు,బోధనా అభ్యసన ప్రక్రియ మెరుగుదలకు చేపడుతున్న అకడమిక్ ప్యానెల్ ఇన్ స్పెక్షన్ పై, ఇన్ చార్జి డి ఈ ఓ మందుల శ్రీరాములు, ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు సమీక్షించారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో, అకడమిక్ ప్యానెల్ ఇన్ స్పెక్షన్ టీమ్స్ నోడల్ అధికారులు,సభ్యులతో నిర్వహించిన సమీక్షలో,పాఠశాలల పరిశీలనలో గుర్తించిన అంశాలు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, విద్యార్థుల అభ్యసన స్థాయిలు,ఎఫ్ ఎల్ ఎన్,టిఎల్ఎం, ఏ ఈ ఏపీ అమలుపై చర్చించారు.క్షేత్రస్థాయిలో పరిశీలనలను మరింత సమర్థవంతంగా నిర్వహించి, లోపాలను సవరించి, విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపడేలా సమన్వయంతో పనిచేయాలని,డీఈవో, ఏ ఎం ఓ సూచించారు.ఈ సమావేశంలో ఇన్ చార్జి డీఈవో మందుల శ్రీరాములు, ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు, అకడమిక్ ప్యానెల్ నోడల్ అధికారులు, టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి కేసులో ఐదేళ్ల జైలు



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి:వాంకిడి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష,రూ.10 వేల జరిమానా విధిస్తూ జిల్లా న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి శారదాదేవి సోమవారం తీర్పు వెలువరించారు. ఈ మేరకు ఎస్పీ నితికా పంత్ తెలిపారు.కేసు వివరాల ప్రకారం.. 2022 మే 7న మధ్యాహ్నం బాలిక ఇతర పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన వడ్డురే హనుమంతు (66) రూ.50 చూపించి దుకాణానికి తీసుకెళ్తానని చెప్పాడు. అనంతరం మాయమాటలు చెప్పి బాలికను తన ఇంటివైపు తీసుకెళ్లాడు. ఈ విషయాన్ని గమనించిన ఓ మహిళ కొద్దిసేపటి తర్వాత నిందితుడి ఇంటి నుంచి బాలిక అరుపులు వినిపించడంతో చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని నిందితుడిని బయటకు తీసుకొచ్చారు.బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి వాంకిడి ఎస్సై లావణ్య కేసు నమోదు చేశారు. అప్పటి దర్యాప్తు అధికారి డీఎస్పీ శ్రీనివాస్ దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. క్రైం నంబర్ 87/2022గా నమోదైన కేసును విచారించిన న్యాయస్థానం పోక్సో చట్టంలోని సెక్షన్ 10 కింద ఐదేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధించింది.ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. శ్రీనివాస్ 11 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించారు. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కె. బాల్‌సింగ్, సీడీఓలు రాంసింగ్, ధనరాజ్ కేసు పురోగతిలో సమన్వయం చేశారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ నితికా పంత్ అభినందించారు. నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీసుశాఖ కట్టుబడి పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.

కే సి గుప్తా ఆశయ సాధనలో శ్రీ వాసవి రక్షణ కవచం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పేద ఆర్యవైశ్యులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఆనాడు వాసవి క్లబ్బు స్థాపించి ఎంతోమంది పేదలకు సహకారం అందించిన స్వాతంత్ర సమరయోధులు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా (కేసిగుప్త) ఆశయ సాధనలో సూర్యాపేట శ్రీ వాసవి రక్షణ కవచం కూడా పనిచేస్తుందని శ్రీ వాసవి రక్షణ కవచం గౌరవ సలహాదారులు తప్సీ గాంధీ, కలకోట లక్ష్మయ్య తెలిపారు.సోమవారం శ్రీ వాసవి రక్షణ కవచం నిర్వాహకులు బచ్చు పురుషోత్తం తో కలిసి జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో ఏర్పాటు చేసిన కే సి గుప్తా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో శ్రీ వాసవి రక్షణ కవచం స్థాపించి పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం, ఆర్థికం గా సహకారం అందిస్తుందని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు కేసి గుప్తా మనవడు సందీప్ గుప్త శ్రీ వాసవి రక్షణ కవచం కు 12 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారని తెలిపారు. శ్రీ వాసవి రక్షణ కవచం ద్వారా నెలకు రూపాయలు 100 చొప్పున దాతల నుండి విరాళములు సేకరించి ప్రతి నెల ఒక పేద ఆర్యవైశ్య కుటుంబానికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నీల స్వరాజ్యలక్ష్మి కాలు ఆపరేషన్ నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి రక్షణ కవచం సభ్యులు కందిమల్ల మధుసూదన్ ,చల్లా సత్యనారాయణ, సోమ ప్రవీణ్ కుమార్, గుడిపాటి రమేష్, జర్నలిస్ట్ కృష్ణయ్య, తల్లాడ కృష్ణమూర్తి, వీరవెల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి,భైంసా: నిర్మల్ జిల్లా తానూరు మండలంలోని ఎల్వి గ్రామంలో శివాజీ పటేల్ అత్తమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి,ఈరోజు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది మాజీ శాసనసభ్యులు వెంట మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సాగరబాయి రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశెట్టి,మౌలాకాన్, గంగారెడ్డి డాక్టర్ బాలు గంగాధర్ పటేల్ , తదితరులు ఉన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం

: రఘునాథ్ యాదవ్



శేరిలింగంపల్లి,ప్రజాస్ఫూర్తి: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రాయదుర్గం మండలంలో నిర్వహించిన ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఆరికపూడి గాంధీ, ఎమ్మెల్యే దయానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ ఎం. రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని తెలిపారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇండ్ల పట్టాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదవ , కురుమ కార్పొరేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

*** ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



ప్రజా స్ఫూర్తి,భైంసా: నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల సమస్యలను వివరించి,పరిష్కరించాలని కోరారు. సర్పంచులు ప్రస్తావించిన సమస్యలను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, సావధానంగా విని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సర్పంచులకు సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ,అధికారులు ఉన్నారు.

క్రమ వసూళ్లకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు



మహబూబాబాద్,ప్రజా స్ఫూర్తి: పోలీసులమంటూ బంగారు వ్యాపారులకు ఫోన్ చేసి డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.నల్గొండ జిల్లా నిడమనూరుకు చెందిన షేక్ ఇర్ఫాన్(29), చింతలచెరువు ప్రశాంత్(26) లను కేసముద్రం పోలీసులు శనివారం సాయంత్రం అరెస్ట్ చేశారని ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.నిందితుడు ఇర్ఫాన్ పోలీస్ యూనిఫాం ధరించి ఫోటో తీసుకుని వాట్సాప్, ట్రూకాలర్ లో డీపీగా పెట్టుకున్నాడని, కేసముద్రంకు చెందిన బంగారు వ్యాపారి వేణుగోపాలాచారికి తాను పార్వతీపురం ఎస్ఐనంటూ ఫోన్ చేసి,దొంగిలించిన బంగారం కొన్నారంటూ బెదిరించి క్యూఆర్ కోడ్ పంపి రూ.88,026 వసూలు చేశాడని ఎస్పీ తెలిపారు. కేసముద్రం సీఐ వై. సత్యనారాయణ, ఎస్ఐ కె. క్రాంతి కిరణ్ లు సాంకేతిక ఆధారాలు, బ్యాంక్ స్టేట్ మెంట్లతో నిందితులను గుర్తించి పట్టుకున్నారని అభినందించారు. వీరు ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు రూ.4.20 లక్షలు వసూలు చేసినట్లు విచారణలో తేలిందన్నారు.నిందితులపై నల్గొండ, ఆదిలాబాద్, ఎచోడ, కట్టంగూర్, తిరుమలగిరి, రామగుండం, బిక్కవోలు పోలీస్ స్టేషన్లలో గతంలో పలు కేసులు ఉన్నాయని,జైలు నుంచి వచ్చాక మళ్లీ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు.వారి నుంచి ఫోన్, యూనిఫాం స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీసుల పేరుతో వచ్చే కాల్స్,డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు నమ్మవద్దని, అనుమానాస్పద క్యూఆర్ కోడ్ లకు డబ్బులు పంపవద్దని,మోసపోతే వెంటనే 1930కు కాల్ చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణలో భాజపా యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు ఉడత నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి భూపాలపల్లి సీఐ శ్రీనివాస్, భాజపా జిల్లా అధ్యక్షుడు ఏదునూతుల నిషిధర్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు, 4వ వార్డు కౌన్సిలర్ కన్నం యుగేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో భాజపా, యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, ఆరోగ్య, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్‌రావు, జన్నే మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, రవికిరణ్, పెండ్యాల రాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కందుల సంపత్, రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదు

*** ఎమ్మెల్యే మురళి నాయక్, చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్**



మ హ బూ బా బా ద్ , ప్ర జా స్ఫూ ర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు వద్ద, గణేష్ నిమజ్జన ఏర్పాట్లను, మహబూబాబాద్ శాసనసభ్యులు, డా" భూక్యా మురళి నాయక్,మున్సిపల్ చైర్ పర్సన్, గుగులోతు జ్యోతి రమేష్ నాయక్,సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని, అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, పారిశుద్ధ్యం,విద్యుత్ సరఫరా, క్రేన్ల ఏర్పాటు వంటి అంశాలపై, అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిజాం చెరువును, పూర్తిస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్ తెలిపారు. మానుకోట అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే మురళి నాయక్, ఆశీస్సులతో, చెరువు వద్ద ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, ఆమె పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మున్నేరు వాగు వద్ద, బతుకమ్మ ఘాట్ అభివృద్ధి పనులకు సంబంధించి,టెండర్ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో, వైస్ చైర్మన్ సువర్ణపు సోమయ్య, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, డి.ఎస్.పి తిరుపతిరావు, సీఐ అంజలి, డి ఈ ఉపేందర్, ఏఈ కుమార్,మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, కౌన్సిలర్లు బొల్లు రాజు, పద్మ ప్రవీణ్, మహమ్మద్ ఖలీల్, సాల్వాయి దిలీప్, కాటా భాస్కర్,బానోత్ భాస్కర్,బద్దెపూరి గోపీనాథ్,నిమ్మల శ్రీను,జిల్లా నాయకులు ఎడ్ల రమేష్,సతీష్ రావు,రెడ్డియాల శీను, మున్సిపల్,పోలీస్ శాఖ సిబ్బంది,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న ఎస్టీ సబ్సిడీ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

*** బీజేపీ ఎస్టీ మోర్చా ధర్నా**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: ఎస్టీ వర్గాలకు సంబంధించి, పెండింగ్‌లో ఉన్న, సుమారు రూ. 1,700 కోట్ల సబ్సిడీ బకాయిలను, ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో, హైదరాబాద్‌లోని ఎస్టీ సబ్సిడీ కమిషన్ కార్యాలయం వద్ద, ముట్టడి,ధర్నా కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,నేనావత్ రవి ఆధ్వర్యంలో జరిగిన,ఈ కార్యక్రమంలో,ఎస్టీ వర్గాలకు రావాల్సిన సబ్సిడీ నిధులను,ప్రభుత్వం ఆలస్యం చేయకుండా, తక్షణమే విడుదల చేయాలని, నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, మహబూబాబాద్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు, గూగులోతు సురేష్ నాయక్,వైస్ ప్రెసిడెంట్, ఇస్లావత్ జ్యోతి నాయక్, జనరల్ సెక్రటరీ, శ్రీను నాయక్, సెక్రటరీ, బానోత్ సందీప్ నాయక్,మీడియా ఇంచార్జ్,గణేష్ నాయక్,కార్తీక్ నాయక్,రాంజీ నాయక్, కొరివి మండల అధ్యక్షుడు, నిమ్మశెట్టి సత్యం,గూడూరు మండల నాయకుడు, ఆంగోత్ గణేష్, 'మన్ కీ బాత్' కన్వీనర్,వాంకుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

*** వైద్య చికిత్స కోసం వడ్ల సుదర్శన చారికి రూ. 3 లక్షల ఎల్ఓసి అందచేత**



ప్రజాస్ఫూర్తి ,షాద్‌నగర్: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం చేయించుకోలేని కొత్తూరు మండల ఇన్ముల్ నార్వ గ్రామవాసి వడ్ల సుదర్శన చారికి మెరుగైన చికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ. 3 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాన్ని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అజయ్ నాయక్,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రాజ్, నాయకులు ఇంద్ర సేన రెడ్డి, కే.కుమార్, కే.నర్సిమ శివ చారి తదితరులు పాల్గొన్నారు.

మా గ్రామంలో బస్సులను ఆపండి

*** లింగారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ల వినతిపత్రం**



ప్రజాస్ఫూర్తి , షాద్‌నగర్: లింగారెడ్డి గూడ గ్రామంలో పల్లె వెలుగు, ఆర్డినరీ బస్సులు సక్రమంగా ఆగకపోవడం వల్ల ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ కరుణ శ్రీని కలిసి వినతిపత్రం అందజేశారు. మా గ్రామంలో ఆర్డీవో కార్యాలయం, ఐటీఐ కార్యాలయం, సెరికల్చర్ కార్యాలయం, యూపీఎస్ పాఠశాల, గురుకుల పాఠశాల వంటి ప్రభుత్వ సంస్థలు ఉన్నందున ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. బస్సులు ఆగకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉదయం వేళల్లో ఎక్స్‌ప్రెస్ బస్సులకు కూడా లింగారెడ్డిగూడలో స్టాప్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ, పల్లె వెలుగు బస్సులు స్టాప్ వద్ద ఆగని సందర్భాలను తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, సింగిల్ విండో డైరెక్టర్ సందుగారి లక్ష్మీకాంత్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు రంగంపల్లి రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సందుగారి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రంగంపల్లి సురేష్ గౌడ్, గ్రామస్తులు, యువ నాయకులు రంగంపల్లి శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మెదక్ లో కరపత్రం విడుదల



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: అరుణోదయ విమలక్క 50 ఏళ్ల కళా, సాంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఈ నెల 26, 27, 28 తేదీల్లో 50 గంటల పాటు ప్రజా కళా జాతర నిర్వహించనున్నట్లు రైతు కూలీ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు బోనాల స్వామి తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని గుల్షన్ క్లబ్ వద్ద ప్రజా కళా జాతర పోస్టర్‌ను ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బోనాల స్వామి మాట్లాడుతూ.. విమలక్క ఐదు దశాబ్దాల ప్రస్థానంలో పాడిన పాటలను ఆలపిస్తూ, ఆమెతో గొంతు కలిపి ప్రజా ఉద్యమాల్లో సాంస్కృతిక స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళా మండపం, బాగ్‌లింగంపల్లిలో ఆట, పాట, మాటలతో 50 గంటల పాటు ప్రజా కళా జాతర కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌తో పాటు ప్రజా సంఘాల నాయకులు ఎల్లం, రమేష్, శ్రీనివాస్, మల్లేశం, గోపాల్, సూరంపల్లి మహేందర్, పీడీఎస్‌యూ (విజృంభణ) విద్యార్థి నాయకుడు మహేష్. సురేష్ తదితరులు పాల్గొన్నారు. బాగ్‌లింగంపల్లిలో ఆట, పాట, మాటలతో 50 గంటల పాటు ప్రజా కళా జాతర కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలోని కళాకారులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌తో పాటు ప్రజా సంఘాల నాయకులు ఎల్లం, రమేష్, శ్రీనివాస్, మల్లేశం, గోపాల్, సూరంపల్లి మహేందర్, పీడీఎస్‌యూ (విజృంభణ) విద్యార్థి నాయకుడు మహేష్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్వేల్లిలో కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు


*** గిరకల కుటుంబం ఆధ్వర్యంలో అన్నదానం.. దాత కుటుంబానికి ఘన సన్మానం**



అందోలు,ప్రజాస్ఫూర్తి : మర్వేల్లి గ్రామంలో వీరశైవ లింగాయత్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్ మందిరం సమీపంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి భక్తులు, గ్రామస్థులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గిరకల వారి కుటుంబం అన్నదాతలుగా వ్యవహరించి, భక్తులకు భోజన వసతి కల్పించారు. అన్నదాన కార్యక్రమం అనంతరం అన్నదాత గిరకల కుటుంబ సభ్యులను వీరశైవ లింగాయత్ యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సేవకు గుర్తుగా బసవేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి అభినందించారు. దాత కుటుంబం చేసిన సేవను కొనియాడుతూ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో భక్తి, సేవాభావాన్ని చాటిచెప్పింది.అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వీరశైవ లింగాయత్ యూత్ సభ్యులు, గ్రామ యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతి పిల్లలకు ప్రభుత్వ బడి నిర్మించాలి

*** హాజీపల్లి శివారులో బడి కోసం పంచాయతీ తీర్మానం**



ప్రజాస్ఫూర్తి ,షాద్‌నగర్ : ఫరూక్‌నగర్ మండలం హాజీపల్లి గ్రామ శివారులో నివసిస్తున్న సంచార జాతుల పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలను నిర్మించాలని గ్రామపంచాయతీ తీర్మానం చేసింది. ఈ మేరకు సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ తీర్మాన ప్రతిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అందజేశారు. గ్రామ శివారులో పాఠశాల లేకపోవడంతో సంచార జాతుల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. చిన్నారులకు సమీపంలోనే విద్య అందేలా పాఠశాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ బడి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు విష్ణు,సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, రాము, జంగయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో నేటి తరానికి స్ఫూర్తిదాయకం కొండా లక్ష్మణ్ బాపూజీ

*** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ప్రజాస్ఫూర్తి, షాద్‌నగర్ : షాద్ నగర్ పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన కీలక పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన ఆయన త్యాగం, నిబద్ధత, ప్రజా సేవ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, షాద్ నగర్ తాలూకా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్, హెల్త్ మోటివేటర్ జక్కుల శ్రీనివాస్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, వి.రామారావు, మందారం నరసింహులు, ట్రెజరర్ గోర్ల రాము, జంగయ్య, బాలస్వామి, బి.నర్సింలు లతో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, ముబారక్, దర్శన్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్, జమాల్పూర్ చందు,ఖదీర్, హాజిపల్లి సర్పంచ్ కుమార్, వార్డు మెంబర్ విష్ణు, నవీన్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు కూడా ప్రజలు ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదిఅన్నారు. సోమవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి కీ.శే. సోమగాని రమణయ్య, కమల దంపతుల జ్ఞాపకార్థం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.ఎచ్.హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ ఎం.డి. షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణు, కౌన్సిలర్ లు గండూరి రమేష్,కీర్తి, మున్సిపల్ ఈ.ఈ కిరణ్, మేనేజర్ బుచ్చి బాబు, ఆర్ ఓ.జ్యానేశ్వరి,సీనియర్ జూనియర్ అసిస్టెంట్స్ సంగు మాధవి, శ్రీను, ఎమ్.డి.గౌసుద్దిన్, యాదగిరి, ఇండ్ల మనోజ్, అజిముద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

రాయినిగూడెంలో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: మండల పరిధిలోని రాయిని గూడెం లోగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారూ ఈ సందర్భంగా గణనాధుని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులు ఆప్యాయంగా అన్న ప్రసాదం అందించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలకు యువతకు భక్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి గౌరవ సలహాదారులుగా ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు గుండెపంగి శ్రీనివాస్ పిడమర్తి వీరస్వామి వంట మాస్టర్ లైన్మెన్ పిడమర్తి వెంకటేశ్వర్లు పిడమర్తి వెంకటనారాయణ ఉత్సవ కమిటీ సభ్యులు నెంబర్ పిడమర్తి ఈశ్వరమ్మ కోటేశ్వరి నాగమణి స్వాతి సంధ్య వీర కుమారి కవిత కుమారి ఈరమ్మ ధనమ్మ సబితా పిడమర్తి విజయ్ రాకేష్ నాని నాగేంద్రబాబు సతీష్ చిన్న వీరస్వామి ప్రణయ్ జ్ఞానేశ్వర్ పిఎస్టి వీరస్వామి రాకేష్ జనార్దన్ సైదులు ఉల్వల్పురి వీరస్వామి అశోక్ జస్వంత్ రిత్విక్ రాకేష్ శ్రీకాంత్ గోపి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ బరిలో కుమ్మేసిన సెయింట్ జోసెఫ్ విద్యార్థులు!

- **డివిజన్ స్థాయిలో దుమ్మురేపి.. జిల్లా స్థాయికి దూసుకెళ్లిన ముగ్గురు**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: కబడ్డీ బరిలో సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇటీవల జరిగిన అండర్-14 డివిజన్ స్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు కె. లోకేష్, వి. జగదీష్, వై. యశ్వంత్ తమ ప్రతిభతో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు.డివిజన్ స్థాయిలో ప్రత్యర్థులకు దీటుగా ఆడి ప్రతిభను చాటిన విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాలలో హర్షం వ్యక్తమైంది.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ స్వామినాథన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విజయాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ ప్రశాంత్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పిఈటి గురుస్వామి, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన చెరువును కాపాడాలని రిలే నిరాహార దీక్ష



ప్రజాస్ఫూర్తి,జన్నారం:జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామ అల్లం వారి కుంట కబ్జాకు గురైందని,కబ్జాకు గురైన చెరువును పరిరక్షించాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు సోమవారం రోజున రేండ్లగూడ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేండ్లగూడ గ్రామ శివారులో సర్వేనెంబర్ 160, 161 లో ఉన్న 24 ఎకరాల కుంట కబ్జాకు గురై ప్రస్తుతం రెండు ఎకరాలు మాత్రమే మిగిలిందని, ఇట్టి విషయంపై కలెక్టర్కు ఇరిగేషన్ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. కలెక్టర్ ఆదేశాలతో కొన్ని రోజుల క్రితం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే చేశారని, కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని అల్లం వారి కుంట ను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, చెరువుకు పూర్వ వైభవం వచ్చేదాకా పోరాటం ఆపేదే లేదని అన్నారు.ఈ రిలే నిరాహారదీక్ష లో సముద్రాల శంకర్,దాసరి తిరుపతి, అల్లం పెద్దన్న, ఆకుల మధు, వెయికంట్ల రవి, పవన్,సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి: నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాల్గొన్నారు.2026-27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ కోసం రూ.6 వేల కోట్లు విడుదల చేయనున్నట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, తాజాగా మరో రూ.1,500 కోట్లు కలిపి రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పరిహారం త్వరగా అందించాలని ఆదేశించారు. రైతులతో నేరుగా చర్చించి, నిబంధనల ప్రకారం భూసేకరణ చేపట్టాలని సూచించారు. ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యంగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. చెల్లింపుల పురోగతిపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులను గుర్తించగా, రూ.2,514 కోట్ల నిధులు విడుదల చేసినట్లు సంజయ్ జాజు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలో భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ పి.అశోక్‌కుమార్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కాటారం సబ్‌కలెక్టర్ సౌరవ్ శర్మ, ఎస్‌డీసీ రమేష్, ఆర్డీవో హరికృష్ణ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలి

- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం - పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్‌ఆర్)పనులను వేగవంతం చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ, ఆర్ అండ్‌ఆర్ పనుల పై మంత్రులు ఉత్తమ్ పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనగామ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమావేశంలో పాల్గొన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరో రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసిన ట్లు పేర్కొన్నారు. అవార్డులు జారీ చేసి న భూములకు పరిహారం చెల్లింపులను తక్షణమే పూర్తి చేయాలని, నిధుల కొరత ఉంటే అదనపు నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపాలని సూ చించారు. భూసేకరణ కు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రతి వారం పురో గతిపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. రైతులతో నేరుగా సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం వారికి మార్కెట్ విలువకు సాధ్యమైనంత స మీపంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ ప్రక్రియ లో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు.అవా ర్డులు జారీ చేసిన భూములకు సంబం ధించిన పరిహారం చెల్లింపులకు మొద టి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూ చించారు. భూసేకరణ,ఆర్ అండ్‌ఆర్ప నులను ప్రతి వారం సమీ క్షించాలని ఆదేశించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో భూసేకరణ,ఆర్‌అండ్‌ఆర్‌కు సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులను గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నీటి పారుదల శాఖ ఎస్.ఈ సీతారాం,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్ కాలనీలో అంగరంగ వైభవం గా గణపతి పూజలు



ప్రజాస్ఫూర్తి, షాద్‌నగర్: షాద్ నగర్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ లక్ష్మి గణపతి మండపంలో కొలువుదీరిన లంబోదరుడు రోజురోజుకూ ప్రత్యేక రూపాల్లో దర్శనమిస్తూ, భక్తులచే నిత్య పూజలు అందుకుంటున్నాడు. సాయంత్రం వేళల్లో వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ప్రత్యేక ధూప, దీప, నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గత నాలుగు ఐదు రోజులుగా ప్రతిరోజూ నిర్వాహకులు భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు కాలనీవాసులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. అనంతరం మండపం ముందు మహిళలు, చిన్నారులు ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి గణపతి మండపం నిర్వాహకులు, కాలనీ కమిటీ అధ్యక్షులు ఏ రమేష్, జనార్ధన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, రాము, రమేష్ గౌడ్, నర్సిరెడ్డి, అనిల్, కిషోర్, సందీప్, బీ. జంగయ్య, బాలకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాల్ రెడ్డి, నరేందర్, నరేష్, మహిళా కమిటి సభ్యులు ప్రవీక, వీనిలా, జయమ్మ, శ్రీనిధి, సుకన్య, లావణ్య, పావని, పద్మమ్మ, చిన్నారులు తదితరులు ఉన్నారు.

వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం (రావే) ఎంతో ముఖ్యం



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామం, గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే) లో భాగంగా సీహెచ్ఎస్డి, సెయింట్థెరిస్సామహిళా కళాశాల ఏలూరుకి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని,గ్రామీణభాగస్వామ్య విశ్లేషణ (పీఆర్ఏ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె శాస్త్రవేత్తలు తెలిపారు. కేవీకే శాస్త్రవేత్తలు గ్రామపంచాయతీ నందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినులు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, వెన్ డయాగ్రమ్, పై చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి, గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న యాజమాన్య పద్ధతులు మొదలగు విధానాల అంశాలపై, పైచార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కలిపించారు. అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, సీహెచ్. నరేష్, పి అక్షిత్ సాయి, ఎన్ సుగంధి, గ్రామ సర్పంచ్ కర్ణం భద్రయ్య, గ్రామ కార్యదర్శి రమ్య రామినేని వసుమతి, రైతులు వెంకన్న, సైదులు, శ్రీను, మల్లేష్ ,విద్యార్థినులు సీహెచ్. తనుశ్రీ, పి జ్యోతి, హబీదా, సీహెచ్. కీర్తి, టీ తేజస్వి, డి డైన పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడితే ఆరోగ్యానికి, పర్యావరణానికి ముప్పు

ప్రజాస్ఫూర్తి, జన్నారం: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని తపాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ కొల్లూరు కమలాకర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి, మూగజీవులకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి వందల సంవత్సరాలు పడుతుందని, దానివల్ల భూమి నిస్సారంగా మారుతుందని తెలిపారు. వేడి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లు, కంటైనర్లలో తీసుకోవడం వల్ల విషపూరిత రసాయనాలు ఆహారంలో చేరి క్యాన్సర్, హార్మోన్ల అసమతుల్యత వంటి తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరించారు.వాడి పారేసిన ప్లాస్టిక్ కవర్లను ఇష్టానుసారంగా బయట పడేయడం వల్ల మురుగు కాలువలు మూసుకుపోయి నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాం అంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తుంగూరి గోపాల్, ఆయుర్వేద వైద్యాధికారి డా. నాగదీపాంజలి, గ్రామ సర్పంచ్ మురిమడుగుల కవిత రాజన్న, ఉప సర్పంచ్ మామిడి రాజన్న, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు చంద్రిక, రామారావు, శ్రీనివాస్, ఆశా కార్యకర్త లలిత తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర సర్కారు అవలంబిస్తున్న విధానం సరైనది కాదు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: సాగర్ నీటి విడుదల విషయంలో ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం స్పష్టత గాని సమయ పాలన గానీ లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులను నింపుతామని చెప్పిన ప్రభుత్వం మండలంలోని రెండు మూడు గ్రామాల చెర్వులు తప్ప ఏ చెరువును నింపలేదన్నారు.సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, నాగార్జునసాగర్ లో 535 అడుగుల నీటిమట్టం ఉండి కూడా పంటలు ఎండిపోవడం బాధాకరం అని, ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు రైతులకు కంట కన్నీరు తెప్పిస్తోందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ నాణ్యమైనది ఇస్తామని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే కూడా రైతులకు ఇబ్బంది లేకుండా కరెంటు ఇస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉన్నదన్నారు. ఇప్పటికైనా సాగర్ నీటి విషయంలో ఒక స్పష్టత తీసుకువచ్చి సరియైన ప్రకటన చేసి ఆరుతడులు ఇవ్వాలని, అలాగే కనీసం విద్యుత్తు 16 గంటలైనా ఇచ్చి రైతులు వేసుకున్న పంటలను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

మారుతినగర్ టు టౌన్‌లో పూజలందుకున్న గణనాథుడు



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండల కేంద్రంలోని మారుతినగర్ టు టౌన్‌లో సోమవారం రాత్రి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూర్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యుడు వెన్నుటి బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు ను శాలువా కప్పి, పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మారుతినగర్ టు టౌన్ కమిటీ సభ్యులు పెండెం శంకర్ గౌడ్, పెండెం సుందరయ్య గౌడ్ పెండెం శ్రీను, శ్రీరామదాసు రాజశేఖర్, గద్వాల అనిల్, చింతల సంజయ్ శివ, పగిళ్ల వినయ్ మామిళ్ల కళ్యాణ్ పెండెం పుల్లయ్య సంతోష్, వెంకటేష్, మామిడి వినయ్‌తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గుగులోతు లులు నాయక్ పార్థివదేహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు నివాళి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: మండల పరిధిలోని లుంబా తండా లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మాజీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణనాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల, రాంబాబు గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి, మాజీ సర్పంచ్ గుగులోతు జమ్మా మక్త నాయక్, బాలు నాయక్, శంకర్ నాయక్, నాగేందర్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, సామ్యా నాయక్, చెన్ను నాయక్, బాలాజీ నాయక్, శీను నాయక్, బాబు నాయక్, గుగులోతు నాగేశ్వరావు నాయక్, ఆర్. శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని కోరుకుంటున్నాము.

భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు నిర్వహించాలి

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం గరిడేపల్లి మండలంలోని కేతవారిగూడెం గ్రామంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని డీఎస్పీ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం వినాయక యూత్ కమిటీ సభ్యులు కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వినాయక యూత్ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

సర్ లో అక్రమంగా ఓటు నమోదుకు యత్నం

*** విచారణ చేయాలని కలెక్టర్ కు పిర్యాదు**



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల్ గ్రామ పంచాయతీలో ఓటరు జాబితా నమోదు (సర్) లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని సర్పంచ్ లకావత్ సక్కు నాయక్ ఆరోపించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సక్కు నాయక్ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి కవ్వాల్ గ్రామ పంచాయతీగా ఉన్న తమ పంచాయతీ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం మూడు పంచాయతీలుగా విభజించడం జరిగిందని, కవ్వాల్ గ్రామపంచాయతీ నుండి హాస్టల్ తండా, బంగారు తండా గ్రామపంచాయతీ లు ఏర్పడ్డాయని అన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సర్ ప్రక్రియలో స్థానికంగా నివాసం లేని కొందరు వ్యక్తులు, ఇతర పంచాయతీలకు చెందిన వారు తమ పంచాయతీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారికి గ్రామంలో నివాసం, ఇంటి పన్ను, రేషన్ కార్డు వంటి ఎలాంటి ఆధారాలు లేవని, కొందరు తప్పుడు, అనుమానాస్పద పత్రాలను సమర్పిస్తున్నారని ఆరోపించారు.కావున ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల నివాస స్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారు సమర్పించిన పత్రాల నిజానిజాలను ధృవీకరించాలని కోరారు. విచారణలో నివాసం లేని వ్యక్తులు తప్పుడు పత్రాలతో ఓటు నమోదుకు ప్రయత్నించినట్లు తేలితే చట్టపరంగా, ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి: గ్రామాల్ లో నిర్వ హించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, శిబిరాల్లో ఏమైనా సమస్యలు ఉంటే ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నయం చేసుకునే అవకాశం ఉంటుందని హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కందితిరుపతి రెడ్డి,గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకట రమణారెడ్డి తెలిపారు.మండలంలోని సుందరగిరి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాలకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. మేడికోవర్ హాస్పిటల్,డాక్టర్ శరత్ ఐ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరాల్లో దాదాపు 5వందల మంది ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.వరంగల్ మేడికోవర్ హాస్పిటల్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ షఫీ నేతృత్వంలో రోగులకు పరీక్షలు నిర్వహించారు.ఈ క్యాంపులో దాదాపు 250మంది పేషెంట్లకు ఈసీజీ,థైరాయిడ్, షుగర్,బీపీ పరీక్షలను ఉచితంగా చేశారు.ఈ సందర్భంగా రోగులకు అవసరమైన ఉచిత సలహాలు,సూచనలు అందించారు.వరంగల్ డాక్టర్ శరత్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య దాదాపు 250మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు.పరీక్షల అనంతరం కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారిని, ముఖ్యంగా కంటిపై పొర,శుక్లాలు ఉన్న రోగులను గుర్తించారు. వీరందరికీ త్వరలోనే ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిన మేడికోవర్,శరత్ ఐ హాస్పిటల్ యాజమాన్యాలకు, వైద్యులకు సర్పంచ్,గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తె లి య జే శా రు . ఈ కా ర్య క్ర మం లో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,సింగిల్ విండో డైరెక్టర్ రామోజు రాజ్ కుమార్, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్,శ్రీమూర్తి శ్రీనివాస్,గిరబోయిన రవీందర్, ఎనగందుల రాజేశ్వరి,పెసరు ప్రమీల,ఆసుపత్రి సిబ్బంది అనూష,కోఆర్డినేటర్ ముసిపట్ల సాగర్,కౌన్సిలర్ సందీప్, సదానందం,క్యాంపు కోఆర్డినేటర్ రవి,ప్రేమల, ప్రవంతి తదితర వైద్య సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

ప్రజా సమస్యలు, భూ సేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలి

*** అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి:కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు, దివ్యాంగ పింఛను పునరుద్ధరణ, కాంట్రాక్ట్ ఉద్యోగం, విశ్వకర్మ రుణాలు, భూ ఆక్రమణలపై వచ్చిన పలు దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ప్రజావాణి అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ మాట్లాడుతుండగా సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు సకాలంలో మెరుగైన పరిహారం అందించి పునరావాస ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందేలా రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రులు ఆదేశించారని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి పటిష్ఠ ఏర్పాట్లు

*** విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్లపై ప్రత్యేక జాగ్రత్తలు: ఎస్పీ నితికా పంత్**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి:వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని ఎస్పీ నితికా పంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని నిమజ్జన పాయింట్లు, రూట్ మ్యాప్‌లను ఆమె పరిశీలించారు. ఆయా ప్రాంతాల నుంచి నిమజ్జనానికి తరలించే విగ్రహాల సంఖ్య, నిమజ్జన మార్గాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిమజ్జన పాయింట్ల వద్ద బారికేడింగ్, లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు బందోబస్తు, క్రేన్లు, అత్యవసర సేవల ఏర్పాట్లపై సమీక్షించారు. విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్ల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వినాయక మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్పీ మాట్లాడి నిమజ్జన ఏర్పాట్లు, సమస్యలు, అవసరాలు, సూచనలను తెలుసుకున్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు పోలీసుశాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన పాయింట్ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.

గ్రామ స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత

*** గాగిరెడ్డిపల్లి గ్రామంలో జిపి కార్మికులకు ఘన సన్మానం**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని సర్పంచ్ సన్నిల్ల కవిత అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సన్నిళ్ల కవిత వెంకటేష్ మాట్లాడుతూ మాట్లాడుతు పరిశుభ్రమైన గ్రామమే మన లక్ష్యం అనే సందేశంతో గ్రామంలో నిరంతరం పారిశుధ్య పనులు చేపడుతూ ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నవారే పారిశుధ్య కార్మికుల పాత్ర చాల గొప్పదాని అన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యకరంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సన్నిల్ల కవిత,వెంకటేష్ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు మంద శ్రీనివాస్,బొమ్మగాని వెంకటేశం గౌడ్,అన్నవేణి శ్రీనివాస్,మానస, మంజులా,రమ,పంచాయతీ కార్యదర్శి సంపత్ గ్రామస్తులు సంపత్ రెడ్డి,రాజయ్య, కొమురయ్య,గట్టు సంపత్ పారిశుధ్య కార్మికులు రాజేశం,సంబయ్య, సమ్మయ్య, రామవ్వ, మూతవ్వ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వ్యవసాయ విధానాలకు వ్యతిరేకం




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:ఈ నెల 28, 29, 30 తేదీలలో,ఖమ్మంలో జరగనున్న,అఖిల భారత రైతు కూలీ సంఘం నాలుగవ జాతీయ మహాసభలను, జయప్రదం చేయాలని కోరుతూ, మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో, ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న,కార్పొరేట్ వ్యవసాయ విధానానికి వ్యతిరేకంగా,రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు.ఆ విధానాల ప్రభావాలపై, ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు,మైసా శ్రీనివాస్,విష్ణువర్ధన్, జానీ,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి,గుజ్జు దేవేందర్,పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, చైతన్య,అరుణ్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు, కుక్కమూడి యాకయ్య,అనిత, కల్పన,మునిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్లో మహాత్మాగాంధీ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఠాగూర్స్ హైస్కూల్ కరస్పాండెంట్ బండారిసాయికుమార్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో స్వామి వివేకానందయూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, కాంగ్రెస్ నాయకులు మేకల ఎల్లయ్య,బీజేపీ కుత్బుల్లాపూర్అసెంబ్లీ ఒబిసి మోర్చా కన్వీనర్ రంగాశ్రీనివాస్గౌడ్, స్థానికనాయకులు బిర్జు సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి కొండపై వెలసిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీసభ్యులు లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లలిత నృత్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో చిన్నారులు పాల్గొని సాంస్కృతిక నృత్యం ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు చిన్నారులను అభినందించి మెమోంటో తో పాటు చిన్నారుల గురువు లలిత ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ పట్టణంలో,ఈ నెల 23వ తేదీన, బుధవారం నిర్వహించనున్న, గణేష్ నిమజ్జనం సందర్భంగా,నిజాం చెరువు వద్ద, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, మహబూబాబాద్ టౌన్ డిఎస్పీ, నంబూరు తిరుపతి రావు తెలిపారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాల్లో, కీలక ప్రాంతాల్లో,పోలీస్ సిబ్బందిని మోహరించామని, ఆయన తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ట్రాఫిక్ నియంత్రణకు, నిరంతర పర్యవేక్షణకు, ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఆయన పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతంలో, డాగ్ స్క్వాడ్ తో ముందస్తు తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఆయన వెల్లడించారు.శోభాయాత్రలో, డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, డీఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి,డీజేలు ఏర్పాటు చేసిన వారిపై,చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఆయన హెచ్చరించారు.గణేష్ ఉత్సవ కమిటీలు,భక్తులు, ప్రజలు,పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా జరిపేందుకు సహకరించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్చార్జి సీఐ,ఎన్. అంజలి,ఎస్ఐలు, గడ్డం ఉమ,బి. అంజమ్మ,యు. సూరయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి:కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలను సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకవచ్చారు. కళాశాలలోఅదనపు తరగతుల గదులు ఏర్పాటు చేయాలని కోరారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ద ష్టికి తీసుకెళ్ళి నిధుల మంజూరుకై కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీధర్,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈగల్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



ప్ర జా స్ఫూ ర్తి , సూ ర్యా పేట : వి ఘ్నా ల ను తొ ల గిం చి వి జ యా ల ను ప్ర సా దిం చే విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీవీ కాలనీలో భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. ఈగల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సహకారదాత, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వినాయకుడి నామస్మరణతో బీవీ కాలనీ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ఈగల్ యూత్ కమిటీ సభ్యులు బాలెంల సాయికుమార్, వేర్పుల శేఖర్, క్రాంతి, నయీమ్, మహేష్, ప్రసాద్, భరత్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాలనీలో ఘనంగా గణపతి పూజలు



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్: షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ పెద్దలు, మహిళలు, యువతతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతికి వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గోపాల్ రెడ్డి, నర్సింహులు యాదవ్, జంగయ్య, గోవింద్, విష్ణు, విశాల్ యాదవ్, రవి ప్రకాష్, దామోదర్ సాగర్, సురేష్, మహేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, రాజేష్‌కుమార్, మహిళలు, యువకులు కాలనీ పెద్దలు ఉన్నారు.

ఘనంగా పూజలందుకున్న గణనాథుడు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం, రామాటాకీస్ ఏరియా, పాత కొత్తగూడెం, బూడిదగడ్డ తదితర ప్రాంతాలలో వివిధ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ తో కలిసి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించారు. గణనాథునికి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మునిగడప వెంకటేశ్వర్లు, బండి నర్సింహా, సునీత, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, భవాని, సాంబిరెడ్డి, మల్లేష్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం

*** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**



ప్రజా స్ఫూర్తి, మెదక్ జిల్లా:మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు రేషన్ కార్డు ఎంతో కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత కల్పించే ముఖ్యమైన పత్రాల్లో ఇది ఒకటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులు అందించే ప్రక్రియను చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

*** జిల్లా ఇంచార్జీ కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి,. ప్రజాస్ఫూర్తి: కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 94 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 55, సర్వే ల్యాండ్స్ 7, వ్యవసాయ 4, పంచాయతీ 3, మున్సిపాలిటీ 3, ఇరిగేషన్ 2,ఆర్ అండ్ బి 2,జిల్లా పరిషత్ 2, మైన్స్ అండ్ జువాలిజి 2, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఉపాధి కల్పన, సంక్షేమ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, లేబర్, హౌసింగ్, ఎక్సైజ్, పరిశ్రమలు,విద్య, విద్యుత్, ఎస్సీ డెవలప్మెంట్, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య, డి సి ఓ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కృతిక, సాత్విక్, జెడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ అలివేలు , ఆర్డీఓ శేఖర్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు అండగా ఫౌండేషన్

*** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన 12 మందికి మూడేళ్లపాటు ఆర్థిక సహకారం**

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గ్రామీణ ప్రాంతాల్లోని పేద, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పొనుగోడు గ్రామానికి చెందిన జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవింద్‌రెడ్డి ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఇటీవల గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ మండల



స్థాయి పాఠశాలల కబడ్డీ పోటీల్లో అండర్14, అండర్17 విభాగాల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. త్వరలో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో అండర్ 14, అండర్ 17 జట్ల నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిలో బాలికలు ఆరుగురు, బాలురు ఆరుగురు, 12 మందిలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు రానున్న మూడేళ్లపాటు అయ్యే ఖర్చులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరిస్తామని అరవింద్‌రెడ్డి హామీ ఇచ్చారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన క్రీడాకారులు తమ నైపుణ్యాలను నిరూపించుకునే అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడల్లో ప్రతిభ ఉన్నవారిని గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత మంది క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

పీజీ కోర్సుల అప్లియోషన్ ఫీజు చెల్లింపునకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

ప్రజాస్ఫూర్తి,భైంసా: భైంసా గోపాలరావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల భైంసాలో 2026-27 విద్యా సంవత్సరానికి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ప్రారంభమైన ఎం.ఏ. ఇంగ్లీష్, ఎం.కామ్.పీజీకోర్సులకుసంబంధించిన అప్లికేషన్ ఫీజు చెల్లింపునకు ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా తీర్చిదిద్దాలన్నతన సంకల్పంలో భాగంగా గోపాలరావు పాటిల్ ప్రభుత్వ



డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో పీజీ కోర్సులు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

వంగిన విద్యుత్ స్తంభం తొలగింపు.. తప్పిన పెను ప్రమాదం

'ప్రజాస్ఫూర్తి' కథనానికి స్పందన..

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ''ప్రాణాలు పోతేనే స్పందిస్తారా..?'' అనే శీర్షికతో ప్రజాస్ఫూర్తి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కొత్తగూడెం పట్టణం రామవరం 15వ డివిజన్‌లో జాతీయ రహదారి పక్కన డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ప్రమాదకరంగా వంగిన విద్యుత్ స్తంభాన్ని సోమవారం తొలగించారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం 15వ డివిజన్‌లో డ్రైనేజీ నిర్మాణం జరుగుతోంది. ఈ క్రమంలో శనివారం రాత్రి వీచిన ఈదురుగాలులు, వర్షం కారణంగా డ్రైనేజీలో ఉన్నవిద్యుత్ స్తంభం రహదారి వైపు వంగిపోయింది. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని 'ప్రజాస్ఫూర్తి' దినపత్రికలో ప్రచురించడంతోపాటు 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రమాదకర పరిస్థితి ఏర్పడినప్పటికీ సంబంధిత అధికారులు సకాలంలోస్పందించకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్



స్తంభం వంగి రెండు రోజులు గడిచినా ఏఈ స్పందించకపోవడంపై స్థానికులు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.

- విద్యుత్ శాఖ ఏఈపై ప్రజల ఆగ్రహం

డ్రైనేజీ నిర్మాణంలోవిద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారుతున్నాయని, వాటిని తొలగించిన అనంతరం డ్రైనేజీ పనులు చేపట్టాలని స్థానికులు గతంలోనే అధికారులను కోరినట్లు తెలిపారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. శనివారం రాత్రి గాలిదుమారంతో కూడిన వర్షం కురవడంతో విద్యుత్ స్తంభం జాతీయ రహదారి వైపు వంగిపోయింది. సమాచారం అందించినప్పటికీ అధికారులు వెంటనే స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ''ప్రాణాలు పోతేనే స్పందిస్తారా?'' అంటూ ప్రశ్నించారు.

– ఎట్టకేలకు స్తంభం తొలగింపు

సోమవారం కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ, మున్సిపల్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ గౌతమ్, డిఈ. నరేష్‌రెడ్డి తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. డ్రైనేజీలో ఉన్న మిగిలిన విద్యుత్ స్తంభాలను కూడా పూర్తిగా తొలగించి, ఆ తర్వాత డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కురుమ యువ చైతన్య సమితి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ:నల్లగొండ జిల్లా కురుమ యువ చైతన్య సమితి జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుండె వెంకటేశం కురుమ, ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా బండారు శంకర్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా చిన్నం వెంకన్న కురుమ ,మందుల శేఖర్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా అన్నం శ్రీకాంత్ కురుమ, ఉపాధ్యక్షులుగా నీల యాదయ్య కురుమ, నాదిరి సత్యనారాయణ కురుమ,మందుల అంజయ్య కురుమ, చీర రవి కురుమ,కోశాధికారిగా మందుల అశోక్ కుమార్ కురుమ,కార్యదర్శిగా మందుల వెంకటేశం కురుమ, గౌర నరసింహ కురుమ,మందుల నాగరాజు కురుమ,సహాయ కార్యదర్శిలు గా ఆదే మల్లేశం కురుమ, కనకాల నరసింహ



కురుమ,అచ్చిన శ్రావణ్ కురుమ,ప్రచార కార్యదర్శులుగా కాస రమేష్ కురుమ, వల్లూరి నరేష్ కురుమ,మిర్యాల సైదులు కురుమ, లతోపాటు కమిటీ సభ్యులుగా ఇద్దరినీ గౌరవాధ్యక్షులుగా ఇద్దరినీ గౌరవ సలహాదారులుగా నలుగురిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు గుండె వెంకటేష్ కురుమ, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ మోటే రవి కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మందుల సత్తయ్య కురుమ, రాష్ట్ర కోశాధికారి రావుల ఐలయ్య కురుమ,ఎల్ బి నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కాల్వేమల్లేశం కురుమ, రాష్ట్ర కార్యదర్శి కంపే శేఖర్ కురుమలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు శంకర్ మాట్లాడుతూకురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,50 సంవత్సరాలు దాటిన ప్రతి కురుమ కు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,కురుమలకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని,దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కొత్తపేటలో ఉన్న కురుమల ఆత్మగౌరవ భవనాన్ని కురుమల విద్యార్థులకే కేటాయించాలని డిమాండ్ చేశారు.

సత్తా చాటిన షాలిన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

భూపాలపల్లి టౌన్, ప్రజా స్ఫూర్తి: మంచిర్యాల జిల్లా సోమగూడెంలోని త్రినేత్ర గార్డెన్ హాలులో ఆదివారం కేఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన షాలిన్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. ఈ విషయాన్ని అకాడమీ ఫౌండర్, డైరెక్టర్, సీనియర్ మాస్టర్ కరాటే శ్రీనివాస్ (మాదాసి) తెలిపారు.కటాస్ విభాగంలో విధిష దేవి, ఆరాధ్య, నివేదన బంగారు



పతకాలు సాధించగా.. జాహ్నవి, తనూశ్రీ, అనుభవ్ రజత పతకాలు, స్నేహజ, హిమన్ష్, శ్రేయస్స్ కాంస్య పతకాలు సాధించారు. స్పారింగ్ విభాగంలో విధిష దేవి, కౌశిక్, తనూశ్రీ బంగారు పతకాలు, శ్రేయస్స్, అనుభవ్, ఆరాధ్య రజత పతకాలు, సుషాన్, స్నేహజ, జాహ్నవి, నివేదన, హిమన్ష్ కాంస్య పతకాలు సాధించారు. వెపన్ కటాస్ విభాగంలో తనూశ్రీ బంగారు పతకం సాధించినట్లు మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.పతకాలు సాధించిన విద్యార్థులతో పాటు మాస్టర్లు శ్రీనివాస్, అశోక్‌లను పోటీల నిర్వాహకులు కుందేల రవి, ప్రసాద్, సీనియర్ మాస్టర్లు నారాయణ, మహేష్, శివ మహేష్, అన్వర్ అభినందించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కూకట్‌పల్లి, ప్రజాస్ఫూర్తి: ఉపాధ్యాయుల సేవలను, అంకితభావాన్ని గౌరవిస్తూ మిత్రా టీమ్, కూకట్‌పల్లి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 పాఠశాలలకు చెందిన 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అపోపరాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో వారి సేవలు అమూల్యమని ఆయన పేర్కొన్నారు. జేఎన్టీయూ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా, బీజేపీ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రావంతి విశిష్ట అతిథులుగా పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అతిథులు ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందించారు.ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్లకు "గురు శ్రేష్ఠ అవార్డు ,ఉపాధ్యాయులకు "గురు రత్న అవార్డు " అందజేసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల అంకితభావం, సేవలను గుర్తిస్తూ నిర్వహించిన ఈ సత్కార కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మిత్రా టీమ్ "టూగేదర్‌వర్ ఎ బ్రెటర్‌టూమారో" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉపాధ్యాయులలో ఉత్సాహాన్ని నింపింది.కార్యక్రమం విజయవంతం కావడంలో మిత్రా టీమ్ పాఠశాలల చైర్మన్లు రవీందర్ రావు, అశోక్, నరేందర్, మల్లేష్, శ్రీశైలం, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ స్వామి, నాగరాజు, రమణ, విష్ణువర్ధన్ కీలక పాత్ర పోషించారు.వారి సమన్వయం, సహకారంతో మిత్రా టీమ్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా విజయవంతమయ్యాయి. కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు మిత్రా టీమ్‌ను అభినందించారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

*** జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు**



ప్రజా స్ఫూర్తి:భైంసా :ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గురు హీరోయిన్లతో వెంకటేష్ స్టెప్పులు

హీరో వెంకటేష్ ముగ్గురు హీరోయిన్లతో కలిసి స్టెప్పులు వేయబోతున్నారు. వెంకటేష్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతోన్న మూవీ ఆదర్శకుటుంబం అక్టోబర్ 2న థియేటర్లలోకి రాబోతుంది. ఇందులో వెంకటేష్‌కు జోడీగా శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా కనిపించబోతుంది. నా రాయణమ్మ అంటూ సాగే పాటను మంగళవారం రిలీజ్ చేయబోతున్నారు. ఈ మాస్ సాంగ్‌లో వెంకటేష్ హీరోయిన్ శ్రీనిధి శెట్టితో పాటు నివేదా పేతురాజ్, డింపుల్ హయతిలతో స్టెప్పులు వేయనున్నారు.

లంగా ఓణీలో కృతిశెట్టి

జనవరి 12 విడుదల ఫస్ట్ లుక్ రిలీజ్

ఉప్పెన సినిమాతో యువతరం కలలరాణిగా మారిపోయిన కృతిశెట్టి అనూహ్యంగా అనిల్ రావిపూడి మల్టీస్టారర్ మూవీ జనవరి 12 విడుదలలో ఛాన్స్ దక్కించుకొని టాలీవుడ్ వర్గాలను సర్‌ప్రైజ్ చేసింది. ఈ మల్టీస్టారర్‌లో వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా నటిస్తున్నారు. కృతి శెట్టితో పాటు కీర్తి సురేష్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది. కృతి శెట్టి బర్త్‌డే సందర్భంగా సోమవారం జనవరి 12 విడుదల మూవీ నుంచి ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో లంగా ఓణీలో ట్రెడిషనల్ లుక్‌లో కనిపిస్తోంది. ఈ సినిమాలో దీపికా రెడ్డి అనే రాయలసీమ యువతిగా మాస్ కోణంలో కృతిశెట్టి పాత్ర డిఫరెంట్‌గా ఉండబోతున్నట్లు సమాచారం. జనవరి 12 విడుదలలో కళ్యాణ్ రామ్‌కు జోడీగా కృతిశెట్టి కనిపించబోతుంది.





పదకొండేళ్ల తర్వాత కన్నడ సినిమాలో అదాశర్మ

అదా శర్మ దాదాపు పదకొండేళ్ల తర్వాత కన్నడ భాషలో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.పునీత్ రాజ్‌కుమా ర్ హీరోగా నటించిన రణ విక్రమ సినిమాతో సాండల్‌వు డ్‌లోకి అడుగుపెట్టింది అదా శర్మ. రణవిక్రమ తర్వాత కన్నడంలో చాలానే ఆఫర్లు వచ్చాయి. తెలుగులో బిజీగా ఉండటంతో వాటిని రిజెక్ట్ చేసింది. లాంగ్ గ్యాప్ తర్వాత ఓ మైథాలజీ మూవీతో సాండల్‌వుడ్‌లోకి రీఎంట్రీ ఇవ్వ బోతుంది అదా శర్మ. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరె క్టర్ బీఎమ్ గిరిరాజ్ దర్శకత్వంలో రామరస పేరుతో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఈ మైథాలజీ థ్రిల్లర్‌లో ప్రధాన నాయికగా అదా శర్మ ఛాన్స్ దక్కించుకుంది. సుడుగాడు తెగల జీవితాల నేపథ్యంలో ఈ సినిమా సాగబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో తాంత్రిక విద్యలు తెలిసిన ఓ మంత్రగత్తెగా డీ గ్లామర్ పాత్రలో అదా శర్మ కనిపించ బోతున్నట్లు సమాచారం. ఆమె లుక్, క్యారెక్టరైజేషన్ విభి న్నంగా ఉంటాయని అంటున్నారు.

ప్రెగ్నెన్సీతో అర్ధరాత్రి వరకు షూటింగ్

ప్రెగ్నెన్సీతో ఉండి కూడా అర్ధరాత్రి వరకు షూటింగ్‌లో పాల్గొన్నది సమంత. ఆమె డెడికేషన్, కమిట్‌మెంట్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రెగ్నెన్సీ కారణంగా సినిమాలకు గ్యాప్ తీసుకున్న ఆమె తమిళంలో ఓ టీవీ షోకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మాస్టర్ చెఫ్ షోకు హోస్ట్‌గా వ్యవహరించబోతుంది. సోని లివ్ ఓటీటీతో పాటు సోనీవిళా టీవీలో ఇది టెలికాస్ట్ కాబోతుంది. కుకరీ షో షూటింగ్ కోసం ఇటీవలే చెన్నె వెళ్లి, షూటింగ్ మొదలుపెట్టింది. గత వారం ఒకే రోజు ఐదారు ఎపిసోడ్స్ తాలూకు షూటింగ్‌ను మేకర్స్ పూర్తిచేసినట్లు తెలిసింది. ఉదయం నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు నాన్‌స్టాప్‌గా చిత్రీకరణ జరిపినట్లు సమాచారం. షూటింగ్ మొత్తం ఎలాంటి అలసట లేకుండా చాలా హుషారుగా కనిపించిందని అంటున్నారు.



టాక్సిక్?

ఈ ఏడాది భారీ అంచనాల నడుమ థియేటర్లలోకి వచ్చిన టాక్సిక్ బాక్సాఫీస్ వద్ద దారుణంగా నిరాశపరిచిం ది. దాదాపు ఆరు వందల కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ మూడు వందల కోట్లలోపే వసూళ్లను దక్కిం చుకుంది. టాక్సిక్ సెప్టెంబర్ 25 నుంచి జీ5 ఓటీటీలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. కన్నడంతో పాటు తెలుగులోనూ రిలీజ్ అవుతోన్నట్లు సమాచారం. థియేటర్ వెర్షన్‌తో పోలిస్తే ఓటీటీ వెర్షన్‌లో చాలా మార్పులు చేసినట్లు సమాచారం. మూడు గంటల పధ్నాలుగు నిమిషాల సుధీర్ఘ రన్‌టైమ్‌తో థియేటర్లలో టాక్సిక్ రిలీజైంది. ఓటీటీ కోసం దాదాపు 30 నిమిషాలు సినిమాను ట్రిమ్ చేయబోతున్నారు. బోల్డు సీన్లతో పాటు కొన్ని యాక్షన్ ఎపిసోడ్స్ కట్ చేయబోతున్నట్లు చెబుతున్నారు. టాక్సిక్ మూవీలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, తారా సుతారియా హీరోయిన్లుగా నటించారు. హ్యూమా ఖురేషి ఓకీలక పాత్రలో నటించింది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. డైరెక్టర్‌తో కలిసి యశ్ ఈ సినిమాకు కథను అందించారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.